# టెంకలాట

చిన్నప్పుడు బచ్చాలాట అని ఒకటి ఆడుకునే వాళ్ళం గుర్తు ఉందా ఎవరికి అయినా ? అసలు ఆ ఆటకి మూలం ఇంకో ఆట ఉంది అట.

మా తాతగారు కాశీభట్ల వీరరాఘవయ్య గారు చెప్పిన ఆ ఆట ఏమిటో చూద్దామా ?

దాని పేరే టెంకలాట. ఇద్దరు కానీ ఇంకా ఎక్కువ మంది పిల్లలు కానీ జమ అయ్యి , మామిడి టెంకలు తెచ్చుకుని ఒక చిన్న వలయంలాగా గిరి గీసుకుని అందులో సమానంగా ఇన్నేసి టెంకలు అని పెడతారు అట.

అలా పేర్చిన మామిడి టెంకల గుట్ట పేరు "గుడి". అలా పేర్చిన గుడికి 12 అడుగుల దూరంలో అందరూ ఒకే వరసలో నిలబడి తమ చేతిలో ఉన్న తెంకలని , ఆ గుడి దగ్గరికి విసురుతారు అట.

ఎవరి టెంక గుడికి దగ్గరపడితే ఆ పిల్లాడు , అలా పడిన టెంకతో ఆ గుడి లో ఉన్న టెంకలను గురి చూసి కొడతాడు అన్న మాట. అప్పుడు ఎన్ని టెంకలు ఆ గిరి దాటి వస్తే ఆ టెంకలు అన్నీ ఆ పిల్లాడివే.అలా టెంకలు కొట్టుకుంటు ఎప్పుడయితే కొట్టే టెంక ఆ గిరిలో ఉండిపోయినా, లేక కొట్టినప్పుడు గిరిలో నుంచి ఒక్క టెంక కూడ బయటికి రాకపోయినా ఆ పిల్లవాడి ఆట పోయినట్టే. తరువాత పిల్లాడికి అవకాశం వస్తుంది అన్న మాట.

అలా గిరిలో టెంకలు అన్నీ అయిపోయేదాకా ఆట సాగుతుంది అన్న మాట. అలా టెంకలు అయిపోయాక మళ్ళీ ఆట మొదలు అవుతుంది. ఇందులో ఎవరు ఎక్కువ టెంకలు గెలిస్తే వాళ్ళు గొప్ప.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఈ ఆటలో మనిషికి "గురి" అనే నిపుణత అలవడుతుంది.

అదర్రా టెంకలాట కథ.

Keywords: Tenkala aaTa, mAmiDi tenka Ata, pillala aaTalu, telugu lO pillala aaTa pATa, bacchAla aaTa, guDi, giri, mAmiDi Tenkalu



PDF created with pdfFactory trial version www.pdffactory.com